News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :86 | ఖమ్మం | మంగళవారం, మే 13, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## 6 నెలలు జైల్లో ఉన్నది చాలాదా! ఇంకా నన్ను కష్టపెడ్తరా?

- నాపై దుష్ప్రచారం సరికాదు
- 47 సెగ్మెంట్లలో పర్యటించాను
- గ్రౌండ్ రిపోర్టు ఆధారంగానే సామాజిక తెలంగాణ
- రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తా
- నేను పార్టీ బలోపేతం కోసమే పనిచేస్తున్నా
- చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

'ఆర్నెళ్లు జైల్లో ఉన్నది సరిపోదా.. ఇంకా నన్ను కష్టపెడతారా? రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తా' అన్నారు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఇవాళ ఆమె తెలంగాణ భవన్ లో మీడియాతో చిట్ చాట్ చేశారు. తాను 47 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించానని, ప్రజల అభిప్రాయాలు సేకరించానని చెప్పారు. ఉన్న పరిస్థితులు ఆధారంగానే సామాజిక తెలంగాణ అంశాన్ని ప్రస్తావించానని అన్నారు. పార్టీపై ప్రజల్లో రోజురోజుకూ నమ్మకం పెరుగుతోందని , ఈ సమయంలో కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం మొదలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం

వివరాలు 2లో..

### ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని దెబ్బ కొట్టాం..

# సైన్యానికి సెల్యూట్

- ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని దెబ్బ కొట్టాం..
- కాల్పుల విరమణకు పాక్ పరిగెత్తుకొచ్చింది
- న్యూక్లియర్ బ్లాక్మెయిల్ సహించం
- భారత్ షరతుల మేరకే చర్చలు



దిల్లీ: ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. 'న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్'కు పాల్పడితే సహించేది లేదని పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు.

**సైన్యం సాహసం, పరాక్రమానికి సెల్యూట్**

"కొన్ని రోజులుగా మనమందరం దేశ సామర్థ్యం, సహనాన్ని రెండింటినీ చూశాం. భారతదేశ పరాక్రమ సేనకు, సరిహద్దు బలగాలు, నిఘా సంస్థలు, శాస్త్రవేత్తలకు ప్రతి భారతీయుడి తరఫున సెల్యూట్ చేస్తున్నా. మన వీర సైనికులు 'ఆపరేషన్ సిందూర్'లో కచ్చితత్వంతో అసమాన శౌర్యాన్ని చూపిస్తూ లక్ష్యాలను ఛేదించారు. వారి వీరత్వం, పరాక్రమం, సాహసానికి సెల్యూట్ చేస్తున్నా.. మన దేశంలోని ప్రతి తల్లి, ప్రతి సోదరి, ప్రతి కుమార్తెకు ఈ పరాక్రమం అంకితం. పహల్గాంలో ఉగ్రవాదులు క్రూరత్వాన్ని చూపించారు. ఈ ఘటన దేశాన్ని, యావత్ ప్రపంచాన్ని వణికించింది. సెలవుల్లో గడిపేందుకు వెళ్లిన అమాయకులను మతం అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందే నిర్దయగా కాల్చి చంపారు. ఇది ఉగ్రవాద బీభత్సానికి, క్రూరత్వానికీ ప్రతీక. దేశంలోని సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నమిది. వ్యక్తిగతంగా నాకెంతో

వివరాలు 2లో..

## జిహాద్ మా విధానం.. ఆర్మీ చీఫే జిహాదీ జనరల్!..

### మీడియా సమావేశంలో పాక్ ఆర్మీ ఆఫీసర్లు



పాకిస్తాన్ ఆర్మీ మరోసారి తమ బుద్ధిని బయట పెట్టుకుం ది. జిహాదే తమ విధానమని స్పష్టం చేసింది. అంతే కాదు ఆర్మీ చీఫ్ జిహాదీ జనరల్ అని వెల్లడించింది. మీడియా సమావేశంలో ఆర్మీ అధికారులు ఈ మేర కు ఈ వ్యాఖ్యలు చేశారు. జనరల్ జియా

వివరాలు 2లో..

## యుద్ధం అంటే రొమాంటిక్ కాదు



వివరాలు 2లో..

- యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదన్న జనరల్ మనోజ్ నరవణె
- ఎన్నో కుటుంబాలు ప్రియమైన వారిని కోల్పోవాల్సి ఉంటుందని వ్యాఖ్య
- సరిహద్దుల్లో నివసించే వారి పరిస్థితి దారుణంగా ఉంటుందన్న మాజీ ఆర్మీ చీఫ్
- యుద్ధం అనివార్యమైతే తప్ప, అది చివరి ప్రత్యామ్నాయంగానే ఉండాలని సూచన

# సిటీలో మరిన్ని గ్లోబల్ ఈవెంట్స్



- మిస్ వరల్డ్ పోటీల తరహా కార్యక్రమాలకు ప్లాన్ చేస్తున్నాం
- పరిశ్రమలకు కేంద్రంగా హైదరాబాద్
- పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ నం.1
- సొనాటా క్యాంపస్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్





:హైదరాబాద్ నగరం సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) హబ్‌గా రూపుదిద్దుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నగరంలోని నానక్‌రామ్‌గూడలో ప్రముఖ టెక్నాలజీ సంస్థ సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు సైతం కీలక కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల విధానాల ఫలితంగా కొత్తగా రూ. 3 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయని, తద్వారా లక్షకు పైగా నూతన ఉద్యోగావకాశాలు కూడా సృష్టించబడ్డాయని వివరించారు. రాష్ట్రంలో మరిన్ని ప్రపంచస్థాయి కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగాల కల్పన, ప్రజా సంక్షేమం అనే నాలుగు కీలక అంశాలను సమతుల్యంగా ముందుకు తీసుకువెళుతున్నామని స్పష్టం చేశారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర లక్ష్య సాధనకు పారిశ్రామికవేత్తలు, నిపుణులు, ప్రజలు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో నాగార్జున సందడి

- డ్రైవింగ్ లైసెన్స్ పునరుద్ధరణ ప్రక్రియ కోసం రాక
- అవసరమైన ఫొటో, సంతకం సమర్పించిన నాగార్జున
- కార్యాలయ సిబ్బందితో సరదాగా సెల్ఫీలు



ప్రముఖ సినీ నటుడు అక్కినేని నా గార్జున సోమవారం హైదరాబా ద్‌లోని ఖైరతా బాద్ రవాణా శాఖ (ఆర్టీఏ) కార్యాల యాన్ని సందర్శిం చారు. తన డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగి యడంతో, దానిని పునరు ద్ధరించుకునేందుకు వ్యక్తిగతంగా ఆర్టీఏ కార్యాలయానికి

వివరాలు 2లో..

## ఏపీలో గెస్ట్ లెక్చరర్లకు శుభవార్త... జీతాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం

- ఏపీలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ గెస్ట్ లెక్చరర్ల జీతాలు పెంపు
- మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రభుత్వ నిర్ణయం
- గంట పారితోషికం రూ.150 నుంచి రూ.375కు పెంపు
- నెల గరిష్ఠ వేతనం రూ.27,000గా నిర్ధారణ
- 1,177 మందికి లబ్ధి... ఉత్తర్వులు తక్షణం అమల్లోకి!

వివరాలు 2లో..



## ఆర్టీఐ కమిషనర్లను నియమించిన తెలంగాణ ప్రభుత్వం





- నలుగురు ఆర్టీఐ కమిషనర్ల నియామకం
- పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డికి బాధ్యతలు
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

# "ఇది నా ఊరు... ఇది నా బాధ్యత"...

### ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించిన మంత్రి నాదెండ్ల

- గుంటూరు జిల్లా కొల్లిపరలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన
- 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహణ
- ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలంలో అధికారులతో కలిసి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల ఇబ్బందులపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. "ఇది నా ఊరు... ఇది నా బాధ్యత" అంటూ, ప్రజల నుంచి స్వయంగా వినతిపత్రాలు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా

వివరాలు 2లో..



# 6 నెలలు జైల్లో ఉన్నది చాలాదా!
# ఇంకా నన్ను కష్టపెడ్తరా?

'ఆర్నెళ్లు జైల్లో ఉన్నది సరిపోదా.. ఇంకా నన్ను కష్టపెడతారా? రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తా' అన్నారు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఇవాళ ఆమె తెలంగాణ భవన్ లో మీడియాతో చిట్ చాట్ చేశారు. తాను 47 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించానని, ప్రజల అభిప్రాయాలు సేకరించానని చెప్పారు. ఉన్న పరిస్థితులు ఆధారంగానే సామాజిక తెలంగాణ అంశాన్ని ప్రస్తావించానని అన్నారు. పార్టీపై ప్రజల్లో రోజురోజుకూ నమ్మకం పెరుగుతోందని , ఈ సమయంలో కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం మొదలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని, సమయం వచ్చినపుడు అన్నీ బయటకు వస్తాయని అన్నారు. తాను పార్టీ బలోపేతం కోసమే పనిచేస్తున్నానని, తనపై దుష్ప్రచారం తగదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నట్టు కవిత చెప్పారు.

## "ఇది నా ఊరు... ఇది నా బాధ్యత"...

- మొదటి పేజీ తరువాయి
మంత్రి మనోహర్ మొత్తం 213 అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేస్తూ, సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొల్లిపర మండలానికి చెందిన సిమ్లా నాయక్, దేవి బాయ్ దంపతులు తమకు కొత్త రేషన్ కార్డు (రైస్ కార్డు) మంజూరు చేయాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించి, వారికి ఏఏవై (%ాూ్%) కార్డు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, తక్షణ సాయంగా ఆ కుటుంబానికి 35 కిలోల బియ్యాన్ని అందజేశారు.ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఖరీఫ్, రబీ రెండు సీజన్లకు కలిపి రైతుల ఖాతాల్లో రూ.12 వేల కోట్ల నగదు జమ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

కొల్లిపర మండలంలో భూ సర్వేకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, వారం రోజుల్లోగా ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, గృహ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు వచ్చే నెలలోపే పొజిషన్ సర్టిఫికెట్లు (పీసీలు) జారీ చేస్తామని తెలిపారు. తెనాలి నియోజకవర్గంలో రైతుల సౌకర్యార్థం రూ.10 కోట్ల వ్యయంతో డొంక రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. కొల్లిపరలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, పారిశుద్ధ్యం, రహదారుల ఆక్రమణల విషయంలో పౌరులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పదేళ్ల కిందట వేసిన రక్షిత మంచినీటి పైప్‌లైన్లకు మరమ్మతులు చేయించి, ఇంటింటికీ తాగునీరు అందిస్తామని

భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ముఖ్యంగా గంజాయిపై ఉక్కుపాదం మోపాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు.గతంలో తాను స్పీకర్‌గా పనిచేసినప్పుడు ఈ ప్రాంత ప్రజల సమస్యలను 18 రోజుల్లోనే పరిష్కరించిన సందర్భాలను, ఈ ప్రాంతంతో తనకున్న అనుబంధాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. అప్పట్లో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వ్యవసాయ యంత్రాలు, ఇళ్ల పట్టాలు, గృహ రుణాలు, పింఛన్లు వంటివి అందించారని తెలిపారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్వీకరించిన అర్జీలన్నింటినీ వారం రోజుల్లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## మన మహిళల సిందూరం తుడిచివేసిన వారికి బుద్ధి చెప్పడానికే 'ఆపరేషన్ సిందూర్'

- మొదటి పేజీ తరువాయి
దేశమంతా నివ్వెరపోయిందని, ఈ ఉగ్రదాడులపై ప్రతి హృదయం ప్రతీకార జ్వాలలతో రగిలిపోయిందని అన్నారు.
"ప్రజలు, రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల వారు ఒక్కతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డారు. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేసిన వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో... అదే ఆపరేషన్ సిందూర్. గత నాలుగు రోజులుగా భారత సైన్యం పోరాట సామర్థ్యాన్ని చూస్తున్నాం. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాద శిబిరాలపై భారత్ క్షిపణులు, డ్రోన్లతో కచ్చితత్వంతో దాడులు చేశాయి. బహావల్ పూర్, మురిడ్కే వంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేయడం ద్వారా భారత్ బీభత్సం సృష్టించింది. ఈ సందర్భంగా మనదేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. మన నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సత్తా ఏంటనేది దేశం మొత్తానికి తెలిసింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం మొత్తం చూసింది. భారత రక్షణ దళాలు చూపిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికంగా నిలుస్తాయి" అని కొనియాడారు.

## జైపూర్ క్రికెట్ స్టేడియానికి మరోసారి బాంబు బెదిరింపులు

- మొదటి పేజీ తరువాయి
సవాయ్ మాన్‌సింగ్ క్రికెట్ స్టేడియానికి మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి.స్టేడియానికి ఈరోజు బాంబు బెదిరింపులు వచ్చినట్లు అదనపు ఎస్పీ లలిత్ శర్మ వెల్లడించారు. స్పోర్ట్స్ కౌన్సిల్ అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈమెయిల్‌తో అప్రమత్తమైన పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని స్టేడియాన్ని ఖాళీ చేయించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్పీ లలిత్ శర్మ తెలిపారు.
కాగా, మూడు రోజుల వ్యవధిలో స్టేడియానికి బాంబు బెదిరింపులు రావడం ఇది రెండోసారి. మే 9న కూడా జైపూర్ స్టేడియానికి ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఈమెయిల్ పంపారు. స్టేడియంలో పేలుడు జరగవచ్చని హెచ్చరించారు.
వీలైనంత వరకూ ప్రతి ఒక్కరినీ రక్షించుకోండి అంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన అధికారులు దర్యాప్తు చేపట్టారు. అంతకుముందు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్‌కు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన సంగతి తెలిసిందే.

## యుద్ధం అంటే రొమాంటిక్ కాదు

భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందంపై కొందరు ప్రశ్నలు లేవనెత్తుతున్న తరుణంలో, భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ నరవణె కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధమంటే రొమాంటిక్ వ్యవహారం కాదని, అదొక బాలీవుడ్ సినిమా అసలే కాదని ఆయన స్పష్టం చేశారు. ఘర్షణ వాతావరణానికి స్వస్తి పలికి, దౌత్య మార్గాల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుణెలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒక కార్యక్రమంలో జనరల్ నరవణె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యుద్ధం లేదా హింస అనేవి మనం ఆశ్రయించాల్సిన చివరి మార్గాలు కావాలి. అందుకే మన ప్రధానమంత్రి 'ఇది యుద్ధాల యుగం కాదు' అని అన్నారు. అవివేకులైన కొందరు మనపై యుద్ధాన్ని రుద్దినా, మనం దానిని ప్రోత్సహించకూడదు" అని పేర్కొన్నారు. పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని కొందరు ప్రశ్నిస్తున్నారని చెబుతూ, "ఒక సైనికుడిగా, ఆదేశాలు వస్తే నేను యుద్ధానికి వెళతాను. కానీ, అది నా మొదటి ఎంపిక కాదు" అని జనరల్ నరవణె తేల్చిచెప్పారు. దౌత్యానికి, చర్చల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవడానికే తాను ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని, సాయుధ పోరాటం వరకు పరిస్థితి రాకుండా చూడాలని కోరుకుంటానని అన్నారు.సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ముఖ్యంగా పిల్లలు పడే ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు. "షెల్లింగ్ జరిగినప్పుడు, రాత్రిపూట సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీయాల్సి రావడం వంటి భయానక దృశ్యాలు చిన్నారుల మనసులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ప్రియమైన వారిని కోల్పోయిన వారి బాధ తరతరాలు వెంటాడుతుంది. పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీటీఎస్‌డీ)

బారిన పడిన వారు, భయంకరమైన ఘటనలు చూసిన ఇరవై ఏళ్ల తర్వాత కూడా చెమటలతో నిద్రలేచి, మానసిక చికిత్స అవసరమయ్యే పరిస్థితులు ఉంటాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దేశాల మధ్యే కాకుండా, కుటుంబాలు, రాష్ట్రాలు, ప్రాంతాలు, వర్గాల మధ్య కూడా విభేదాలను హింస ద్వారా కాకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "జాతీయ భద్రతలో మనమందరం సమాన భాగస్వాములం. హింస దేనికీ సమాధానం కాదు" అని నరవణె ఉద్ఘాటించారు. భారత్, పాకిస్థాన్ లు శనివారం భూమి, ఆకాశం, సముద్ర మార్గాల్లో అన్ని రకాల కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయడానికి ఒక అవగాహనకు వచ్చిన నేపథ్యంలో జనరల్ నరవణె వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## ముగిసిన భారత్, పాకిస్థాన్ డీజీఎంఓల హాట్‌లైన్ సంప్రదింపులు

- మొదటి పేజీ తరువాయి
సాయంత్రానికి వాయిదా పడ్డాయి. కాల్పుల విరమణ, ఉద్రిక్తతల తగ్గింపు, పీఓకే తదితర అంశాలపై డీజీఎంఓలు చర్చించి ఉంటారని భావిస్తున్నారు.
సాధారణంగా ఇరు దేశాల డీజీఎంఓల మధ్య హాట్‌లైన్ ద్వారా లేదా ఇతర ప్రత్యేక మార్గాల ద్వారా సంప్రదింపులు జరుగుతుంటాయి. సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులు, కాల్పుల విరమణ ఒప్పందాల అమలు, అనుకోని సంఘటనల నివారణ వంటి అంశాలపై ఈ చర్చల్లో ప్రధానంగా దృష్టి సారిస్తారు. ఇరు సైన్యాల మధ్య సమన్వయం, సమాచార మార్పిడికి ఈ వ్యవస్థ అత్యంత కీలకంగా పనిచేస్తుంది.అయితే, నేటి చర్చల్లో ఏయే అంశాలు ప్రస్తావనకు వచ్చాయి, ఏమైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారా అనే వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఇరు దేశాల మధ్య సంబంధాలు, సరిహద్దుల్లో శాంతి స్థాపన దృష్ట్యా డీజీఎంఓ స్థాయి చర్చలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.

## జిహాద్ మా విధానం.. ఆర్మీ చీఫే జిహాదీ జనరల్!..

- మొదటి పేజీ తరువాయి
ఉల్ హక్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే తమ అధికారిక నినాదంలో మార్పు వచ్చినట్లు చెప్పారు. మార్గదర్శక సూత్రాలైన ఇత్తెహాద్( ఐక్యత), యాకీన్ (విశ్వాసం), తంజీమ్(క్రమశిక్షణ) ల స్థానంలో ఇమాన్?(విశ్వాసం), తక్వా(దైవభక్తి), జిహాద్? ఫి%-%సబిలిల్లా(దేవుడి పేరు మీద పోరాటం)లను చేర్చినట్లు తెలిపారు. ఇమాన్, తఖ్వా, జిహాద్ ఫి-సబిలిల్లా, అంటే విశ్వాసం, భక్తి మరియు దేవుని పేరు మీద పోరాటం అని అర్థం, అని ఆయన అన్నారు. ఒకవైపు కాల్పుల విరమణకు సిద్ధమంటూ ప్రతిపాదన చేసిన పాకిస్తాన్? ఒప్పందం కుదిరిన కొన్ని గంటల్లోనే ఉల్లంఘనకు పాల్పడింది. తాజాగా ఇరు దేశాలకు చెందిన మిలిటరీ ఆపరేషన్? డీజీల మధ్య చర్చలు జరగాల్సి ఉన్న రోజునే అక్కడి ఆర్మీ అధికారులు మరోసారి ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.

## ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో నాగార్జున సందడి

- మొదటి పేజీ తరువాయి
విచ్చేశారు.లైసెన్స్ పునరుద్ధరణ ప్రక్రియలో భాగంగా నాగార్జున అక్కడ అవసరమైన లాంఛనా లను పూర్తి చేశారు. అధికారులు సూచించిన మేరకు ఆయన తన ఫొటోను అందించడంతో పాటు, సంబంధిత పత్రాలపై సంతకం చేశారు.తమ అభిమాన నటుడు నాగార్జున స్వయంగా కార్యాలయానికి రావడంతో అక్కడి సిబ్బంది, అధికారులు ఆయనతో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఆసక్తి కనబరిచారు. నాగార్జున కూడా వారిని నిరాశపరచకుండా వారితో కలిసి సరదాగా ఫొటోలకు పోజులిచ్చారు. సిబ్బందితో కాసేపు ముచ్చటించి, అనంతరం తన వాహనంలో అక్కడి నుంచి నిష్క్రమించారు.

## పోలీస్ విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లె పర్యటన సందర్భంగా వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయిన సంగతి తెలిసిందే. కొంతమంది కార్యకర్తలు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిని విచారణకు పిలిచారు. పాపిరెడ్డిపల్లెలో జగన్ హెలికాప్టర్ ల్యాండైన తర్వాత పలువురు కార్యకర్తలు, అభిమానులు దూసుకొచ్చారు. ఈ సందర్భంగా జగన్ భద్రతపై తాము చేసిన

సూచనలను తోపుదుర్తి పెడచెవిన పెట్టారని విమర్శించారు.తోపుదుర్తి మాటలతో రెచ్చిపోయిన కార్యకర్తలు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. వైసీపీ కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి రెచ్చగొట్టాడని తమ దర్యాప్తులో తేలినట్లు పోలీసులు వివరించారు. దీంతో ఆయనపై కేసు నమోదు చేసి విచారణకు హాజరుకావాలంటూ నోటీసులు పంపించారు. తాజాగా సోమవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి శ్రీసత్యసాయి జిల్లా సీకేపల్లి పీఎస్‌లో పోలీసుల విచారణకు హాజరయ్యారు.

## ఏపీలో గెస్ట్ లెక్చరర్లకు శుభవార్త... జీతాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి పారితోషికాలను గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం నాడు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు (జీఓ) జారీ చేసింది. పెంచిన వేతనాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.తాజాగా విడుదల చేసిన జీఓ ప్రకారం, గెస్ట్ లెక్చరర్లకు ప్రస్తుతం గంటకు చెల్లిస్తున్న రూ.150 పారితోషికాన్ని రూ.375 కు పెంచారు. దీంతో పాటు, నెలకు గరిష్ఠంగా పొందగల వేతనాన్ని రూ.27,000గా ప్రభుత్వం నిర్ధారించింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 1,177 మంది గెస్ట్ లెక్చరర్ల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనివ్వనుంది.
రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్ ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, గెస్ట్ లెక్చరర్ల వేతనాల పెంపునకు చొరవ చూపినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీర్ఘకాలంగా ఉన్న గెస్ట్ లెక్చరర్ల అభ్యర్థన మేరకు ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేతనాల పెంపుదల వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందని, విద్యా బోధన మరింత మెరుగుపడటానికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## ఆర్టీఐ కమిషనర్లను నియమించిన తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నియామకాలు చేపట్టింది. రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్లుగా నలుగురిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా ఈ పదవులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.నూతనంగా నియమితులైన వారిలో పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి ఉన్నారు. పౌరులకు సమాచారం అందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే.ఈ నలుగురు కమిషనర్ల నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది. వీరు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో సమాచార కమిషన్ పాత్ర అత్యంత ముఖ్యమైనది.

## 6 నెలలు జైల్లో ఉన్నది చాలాదా! ఇంకా నన్ను కష్టపెడ్తరా?

- మొదటి పేజీ తరువాయి
చేస్తున్నారని, సమయం వచ్చినపుడు అన్నీ బయటకు వస్తాయని అన్నారు. తాను పార్టీ బలోపేతం కోసమే పనిచేస్తున్నానని, తనపై దుష్ప్రచారం తగదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నట్టు కవిత చెప్పారు.

## ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని దెబ్బ కొట్టాం.. సైన్యానికి సెల్యూట్

- మొదటి పేజీ తరువాయి
బాధను కలిగించింది. ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు భారతీయ సైన్యానికి పూర్తి స్వేచ్ఛను కల్పించాం"

**బెంబేలెత్తిన పాక్.. చర్చలకు పరుగెత్తుకొచ్చింది..**

"పౌరులు, పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచాయి. భారతీయ మహిళల నుదుట సిందూరాన్ని చెరిపేస్తే.. దానికి సమాధానం ఎలా ఉంటుందో ప్రతి ఉగ్రవాది, ఉగ్రసంస్థకూ అర్థమైంది. ఆపరేషన్ సిందూర్.. ఒక పేరుకాదు.. ఇది దేశంలోని కోట్లాది మంది ప్రజల మనోభావాలతో ముడిపడి ఉంది. ఆపరేషన్ సిందూర్ న్యాయం కోసం ఒక అఖండమైన ప్రతిజ్ఞ. ఆ ప్రతిజ్ఞతోనే ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పుర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని సృష్టించాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని తీసుకొచ్చింది. మన చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణ కోసం ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు"

**పాక్ రక్షణ వ్యవస్థలన్నీ ఛిన్నాభిన్నం..**

"రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. మనదేశానికి వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. మన దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేస్తోన్న పోరాటానికి మద్దతుగా నిలవాల్సింది పోయి పాకిస్థాన్.. భారత్‌పై దాడిని ప్రారంభించింది. మన స్కూళ్లు, కాలేజీలు, గురుద్వారాలు, సామాన్య పౌరుల నివాసాలే లక్ష్యంగా దాడులు చేసింది. మన సైనిక స్థావరాలను టార్గెట్ చేసుకుంది. దీంతో పాక్ నిజస్వరూపం, కుట్రలు బట్టబయలయ్యాయి. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను మన క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో మన మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్ అసహ్యకరమైన సత్యాన్ని ప్రపంచం మరోసారి చూసింది. ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ సైన్యంలో ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజానికి ఇంతకన్నా పెద్ద సాక్ష్యం ఇంకేం కావాలి?"

**భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు**

"ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా మన దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై షరతుల మేరకే చర్చలు ఉంటాయి. మన నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుంది. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసింది. సాంకేతిక యుద్ధంలో భారత్ పరిణతి, ఆయుధ సంపత్తిని ప్రదర్శించింది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో.. ఎంత శక్తిమంతమైనవో చాటింది"
పాకిస్థాన్ బతికి బట్టకట్టాలనుకుంటే.. మోదీ సీరియస్ వార్నింగ్

# మనసు దోసేశారు..సార్

● సాదా.. సీదాగా రోడ్డు వెంట బండి వద్ద టిఫిన్ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,అశ్వారావుపేట:** హంగు ఆర్భాటానికి దూరంగా ఉంటూ.. ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమయ్యే ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. సోమవారం ఉదయం రోడ్డు వెంట టిఫిన్ బండి వద్ద దోస తిన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు.. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి వెళుతూ..పోలీస్ స్టేషన్ రింగ్ సెంటర్ లో ఆగారు. రోడ్డు వెంట ఉన్న టిఫిన్ బండి వద్దకు ఓ సామాన్యుడి మాదిరి గా వెళ్లి హాఫ్ దోస, సింగల్ ఇడ్లీ తినగా.. సార్ భలే సింపుల్ అంటూ స్థానికులు ఒకి%శీ%త ఆశ్చర్యంగా చూశారు. అక్కడున్న.. స్థానిక ఆదివాసీ యువతను ఆప్యాయంగా పలకరించగా..వారంతా ఎంపీ తో సెల్ఫీలు తీసుకుని ఆనందించారు.

## మెడికల్ ఖర్చులకు వాసుపల్లి పది వేలు ఆర్థిక సాయం

● ఇచ్చిన మాట తప్పని జననేత జగన్ మాత్రమే
● ఎన్నికల హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం
● మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 11 :** వెన్నుపూస వ్యాధితో బాధపడుతున్న ఉమ్మడి రాజేష్ అనే యువకుడికి మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి దక్షిణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.10 వేలు మెడికల్ ఖర్చులకు అందజేశారు. 34వ వార్డుకు చెందిన ఓ పేద కుటుంబానికి ఆసరా కల్పించడానికి సోమవారం వాసుపల్లి స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతోమంది పేదలకు కార్పొరేట్ వైద్యం కల్పించిన వైయస్సార్ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి మించి ఆరోగ్యశ్రీలో సేవలు చేర్చారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరమైన విద్యా వైద్యం నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రజలు నాడి తెలుసుకున్న జననేత వారికి ఏం కావాలో వాటిని మేనిఫెస్టోలో చేర్చి 99 శాతం ప్రజలకు సంక్షేమం పరిపాలన అందించిన ఏకైక నాయకుడు జగన్ మాత్రమేనని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు ప్రజలు కూటమి మాటలు నమ్మి ఓటు వేసినందుకు తగిన గుణపాఠం చెప్పారని బాధపడుతున్నారన్నారు. మళ్లీ వైఎస్ఆర్సిపి సంక్షేమ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగినా అత్యధిక మెజార్టీతో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ తో పాటు అభివృద్ధి అందించాలని కూటమి ప్రభుత్వాన్ని వాసుపల్లి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తోట పద్మావతి, ఆలయ చైర్మన్ లంద రమణ, 34 వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు లింగం శ్రీను, అంబటి అప్పలరాజు, దూడ అప్పారావు, సౌత్ క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు సువార్త రాజు (సుబ్రహ్మణ్యం), సౌత్ బూత్ కమిటీ మరియు 39వ వార్డ్ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,గంగళ రామరాజు, తదితర వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి ప్రమాదభీమా ఐదు లక్షల రూపాయల చెక్కు

# అందచేసిన సీతంరాజు సుధాకర్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 12** : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తానని విశాఖ దక్షిణ నియోజక వర్గ టీడీపి సమన్వయకర్త ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. జనవరి 7 న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జీవీఎంసీ 29 వ వార్డుకు చెందిన పురికిటి నాగేంద్ర అలియాస్ మున్న కుటుంబానికి ప్రమాద భీమా సొమ్ము ఐదు లక్షల రూపాయల చెక్కును సీతంరాజు సుధాకర్ చేతుల మీదుగా అందచేశారు అనంతరం సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తతోపాటు వారి కుటుందానికి భరోసా, భద్రత లభిస్తుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు, నమ్మినవారికి అండగా ఉండే విధంగా, పార్టీ కార్యకర్తలు చనిపోతే వారి కుటుయిం రోడ్డున పడకుండా ఉండేందుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రమాదబీమా ప్రారంభించారన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ వురికిటి నారాయణరావు,టీడీపీ నాయకులు బత్తిన నవీన్ కుమార్, చొల్లంగి శేఖర్, కండిపల్లి సరీష్ కుమార్ పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల కాంటాలను పర్యవేక్షించిన, చేగుంట తహసీల్దార్

**మే (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల్ వివిధ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల లో వున్న కాంటాలను చేగుంట మండల తహసీల్దార్ శ్రీకాంత్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ మీడియా తో మాట్లాడుతూ, చేగుంట మండలం 19 ఐకెపి సెంట్రర్లు 6 పిఏసిఎస్,1 ఎఫ్ పిఓ మొత్తం 26 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 25 వెయ్యిల క్వింటాళ్ల సన్న ధాన్యం, సుమారు 1 లక్ష క్వింటాల్లా దొడ్డు ధాన్యం మొత్తం 1.25 క్వింటాల్ల వరి ధాన్యం మెదక్ జిల్లాలోనే అత్యధికంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 3300 రైతుల నుండి సేకరించిడం జరిగింది. సుమారు 2600 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో సదరు నగదును జమచేయడం జరిగింది, మిగిలిన రైతుల ఖాతాలోకి త్వరలో నగదు బదిలీ చేస్తం.అలాగే పిట్ల తండా, రుక్మాపూర్, చేగుంట గ్రామాలలో ధాన్యం సేకరణ పూర్తి చేసి, అట్టి కొనుగోలు కేంద్రాలను మూసివేయడం జరిగింది. ఈ పర్యవేక్షణ లో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ స్వప్న, మండల గిర్దవరు జయభారత్ రెడ్డి , పిపిసి ల ఇంచార్జీలు, పిఎసిఎస్ ల, సీఈవో లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత అన్ని రంగాల్లో ముందుండి తమ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలి.

గుండాల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు డిఎస్పి చంద్రభాను.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 12,**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా గుండాలలో పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈ రోజుతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రబాను హాజరయ్యారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్లో గుండాల, ఆళ్లపల్లి, కొమరారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 40 జట్లు పాల్గొన్నాయి. ఈ 40 జట్లలో ఫైనల్ కు దామరతోగు మరియు చిన్న వెంకటాపురం జట్లు చేరుకున్నాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫైనల్ మ్యాచ్ నందు రెండు జట్లు హెూరాహెూరీగా పోరాడినాయి. రెండు జట్లలో దామతోగు జట్టు విజేతగా నిలిచింది.మొదటి స్థానంలో నిలిచిన దామరతోగుకు జట్టుకు బహుమతిగా 15000/- రూపాయలు మరియు షీల్డ్ అందజేశారు. చిన్న వెంకటాపురం జట్టుకు ద్వితీయ బహుమతిగా 10,000/-ల రూపాయలు మరియు షీల్డ్ అందజేయడం జరిగింది.మామకన్ను జట్టుకు తృతీయ బహుమతిగా 6000/-ల రూపాయలు మరియు షీల్డ్ ను అందజేయడం జరిగినది.ఈ సందర్బంగా ఇల్లందు డిఎస్పి చంద్రబాను గారు మాట్లాడుతూ ఏజెన్సీ యువత చెడు మార్గాల జోలికి పోకుండా చదువు, క్రీడలపై దృష్టి పెట్టాలి అని తెలిపారు.అసాంఘిక శక్తులకు సహకరించవద్దని కోరారు.ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని పోలీసు వారు తమ వంతు భాద్యతగా క్రీడా పోటీలు,మెడికల్ క్యాంపులు, రోడ్డులు, కమ్యూనిటీ హాళ్లు,క్రీడాస్థలాల ఏర్పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించిన గుండాల సీఐ రవీందర్,యస్ఐ రవూఫ్ మరియు గుండాల సిబ్బందిని అభినందించారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించండి.



● ఎంపిక ప్రక్రియలో అసలైన అర్హులను అన్యాయం.
● ప్రహసనంగా లబ్ధిదారుల ఎంపిక.
● ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు.
● ఇందిరమ్మ ఇండ్లకు పారదర్శకంగా ఎంపిక చేయాలి..
● సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ మణుగూరు ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 12,** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంపికలో పినపాక నియోజకవర్గంలో నిరాశ్రయులు , ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని, పేదలకు భద్రమైన గృహాలను ఇందిరమ్మ పథకంలో అందిస్తామని పాలకులు చెప్పిన మాటలు హామీలకే పరిమితమ

య్యాయని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆరోపించారు. సోమవారం తన కార్యాలయం లో మీడియాతో మాట్లాడారు గత గోదావరి వరదల సమయం లో ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులుగా మారిన వారికి సైతం ఇందిరమ్మ ఇల్లు దక్కలేదన్నారు. అలాగే మల్లెల మడుగు గ్రామంలో నిరుపేద కుటుంబంతో ఇద్దరు దివ్యాంగు

లతో పూరి గుడిసెలో నివసిస్తున్న కుటుంబాన్ని కూడా అధికారులు గుర్తించకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించారని, పథకం ఎంపికలో అధికారుల పనితీరుకు ఈ ఘటన

నిదర్శనంగా నిలుస్తుందన్నారు.

అనేక గ్రామాలలో డబ్బున్న వాళ్లకు రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్లకు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించడం జరిగిందని, ఇది సరికాదన్నారు. ఇటీవల విడుదలైన లబ్ధిదారుల జాబితాలో పంచాయతీ కమిటీ సభ్యుల కుటుంబసభ్యులు వంటి అర్హత లేని వ్యక్తులు ఎంపికై ఉండటంతో అసలైన నిరుపేదలకు గృహ కల నెరవేరకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు , కమిటీ సభ్యులు ప్రత్యక్ష ప్రమేయంతో లబ్ధిదారుల ఎంపికను వక్రీకరించా రని, పారదర్శకత లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. ఎంపిక ప్రక్రియలో అసలైన అర్హులను నిర్లక్ష్యం చేయడం వల్ల, నిజమైన నిరు

పేదలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అసలైన నిరుపేదలకు గృహాలు కల్పించడంలో రాజకీయ

జోక్యం తగదన్నారు.మరో పక్క వాస్తవ సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని ముఖ్య

మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసినా, నియోజక వర్గంలో అధికారుల పనితీరుతో పరిస్థితి దీనికి భిన్నంగా ఉందన్నారు. అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా అనర్హులకు, ఆర్థికంగా ఉన్న వారికి ఎలా ఇళ్లను కేటాయిస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీలు ఉన్నా నిరుపేదలకు న్యాయం జరగడం లేదని మండిపడ్డారు. ఎంతో మంది నిరుపేదలు ఇండ్లు కోసం ఎదురుచూస్తున్నా అధికారులు, కనికరం చూపడం లేదని మండిపడ్డారు. అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపికలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నాయకులు వారికి ఇష్టం వచ్చిన రీతీన అనర్హులకు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కారు, ట్రాక్టర్, ఎక్కువ భూమి, గతంలో ఇందిరమ్మ ఇండ్లు పొందిన తదితర వారికి ఇండ్లు మంజూరు చేసారని, నిజమైన అర్హులకు ఇండ్లు రాకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులను ఇండ్లు కావాలని ప్రజలు అడిగితే అధికార పార్టీ నాయకులు ఎవరు చెప్పితే వారి పేర్లు మాత్రమే వస్తాయని, మా చేతిలో ఏమి లేదని వారు ఘంటాపథంగా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పేద ప్రజలను గాలికి వదిలేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యను పట్టించుకోని అసలైన పేదలు, అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గం లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పై జిల్లా కలెక్టర్ రి- వెరిఫికేషన్ చేసి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లోని నిజమైన అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేసి పేదలకు న్యాయం చేయాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వాటిని తక్షణమే అమలు చేయాలని రవి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు ఇందిరమ్మ పథకాన్ని సమర్థవంతంగా నియోజకవర్గం లో అమలు చేయాలని, తొలి, మలి దశ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అత్యంత పేదవారికే ఈ ఇళ్లను కేటాయించాలని ఆయన స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపులో పారదర్శకత ఉండాలని, అర్హులకే అవకాశం కల్పించాలని, నిరుపేదలకు న్యాయం జరగాలని ఆయన కోరారు.

## దుర్గ కుమారి 25వ వర్ధంతి సందర్భంగా 200 మందికి అన్నదానం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 11 :** ఏ వి ఎన్ కాలేజ్ మాజీ ఫన్సిపాల్ దుర్గ కుమారి 25వ వర్ధంతి సందర్భంగా మాజీ ఏసీపీ రంగరాజు వివేకనంద ఆశ్రమలు 200 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పోలీసు అధికారి రంగరాజు మాట్లాడుతూ ఏ వి ఎన్ కాలేజ్ మున్సిపల్ గా దుర్గ కుమారి వెలలేని సేవలు అందించారని ప్రతి సంవత్సరం ఆమె పేరు మీద సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా వివేకానంద ఆశ్రమంలో ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలియజేశారు నిరంతరం అన్నదాన నిర్మిస్తున్న వివేకానంద సంస్థని రంగరాజు అభినందించారు.

## వడియారం ప్రభుత్వ పాఠశాలలో, హెచ్ఎం లీలావతి, అధ్యక్షతన పేరెంట్స్ మీటింగ్




**మే 12 ( సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండలం వడియారం గ్రామ ప్రభుత్వ పాఠశా ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు చేపట్టిన బడిబాట కార్యక్రమం లో భాగంగా సోమవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడియారంలో హెచ్ఎం లీలావతి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ మౌలిక సదుపాయాలతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం కంప్యూటర్ విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సిద్ధిరాములు, జూనియర్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, పేరెంట్స్ సూర్య ప్రకాష్, యాదగిరి, రాజశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు



**మే 12 ( సీ కే న్యూస్) చేగుంట:**మాసాయిపేట గ్రామానికి చెందిన ఏశం కుమార్, వయస్సు 41 సంవత్సరాలు, తండ్రి మల్లయ్య కులం యాదవ్, వృత్తి వ్యవసాయము, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, వివరాల మేరకు, శనివారం తేది 10.05.2025 నుండి ఏశం కుమార్ అనే వ్యక్తి బయటకు వెళ్లి వేస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల బతకడంతో ఆచూకీ కనబడటం లేదని అతని భార్య ఏశం బాలమణి వయసు 38 సంవత్సరంలు,వారి ఫిర్యాదు మేరకు చేగుంట జి చైతన్య కుమార్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేగుంట పిఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు ఐఐఐఈ పర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్ పురస్కారం.

## షిల్లాంగ్ లో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 12,**బహుముఖ విస్తరణ ప్రణాళికలతో సింగరేణి సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) వారు ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశం లో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తరపున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ మరియు ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు భాస్కర్ పురస్కారాన్ని స్వీకరించారు. షిల్లాంగ్ లో ప్రదానం చేసిన అవార్డును సోమవారం సింగరేణి భవన్ లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభానీ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ సంస్థ సీఎండీకి అందజేశారు.

సింగరేణి సీఎండీగా ఎన్.బలరామ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలోనూ సింగరేణిని ముందుకు తీసుకెళు ండటం తదితర అన్ని అంశాలను పరిగణ నలోకి తీసుకొని అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా కంపెనీ విభాగంలోనూ మంచి టర్నోవర్ ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు.



సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... సంస్థకు పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రతీ ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సంస్థ ఉన్నతి కోసం ఉత్పాదకత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో మేఘాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కోలిండియా, ఎన్ ఎం డీసీ, మజ్గావ్ డాక్ యార్డు, భెల్, బీపీసీఎల్, ఎంసీఎల్, హెచ్ ఏఎల్ తదితర సంస్థల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వడియారం ప్రభుత్వ పాఠశాలలో, హెచ్ఎం లీలావతి, అధ్యక్షతన పేరెంట్స్ మీటింగ్



**మే 12 ( సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండలం వడియారం గ్రామ ప్రభుత్వ పాఠశా ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు చేపట్టిన బడిబాట కార్యక్రమం లో భాగంగా సోమవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడియారంలో హెచ్ఎం లీలావతి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ మౌలిక సదుపాయాలతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం కంప్యూటర్ విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సిద్ధిరాములు, జూనియర్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, పేరెంట్స్ సూర్య ప్రకాష్, యాదగిరి, రాజశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన,తుమ్మల మురళీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 12.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో శ్రీ భూనీల గోదా సమేత చెన్నకేశవ స్వామి వారి ధ్వజ ప్రతిష్ట సంయుక్త వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు స్టేట్ లీడర్ తుమ్మల మురళీధర్ రెడ్డి మానస రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు వారి కుమారులు రితీష్ రెడ్డి నితీష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి బ్రహ్మోత్సవ వేడుకల్లో ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులం పాల్గొంటామని మాకు ఇష్టదైవం చెన్నకేశవ స్వామి దేవాలయం అని మాట్లాడినారు.

# విరాళం అందించిన దాతలకు ఘనంగా సన్మానం.

- **గుడి కమిటీ ఛైర్మన్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో.**




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 12.** యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని అరూరు గ్రామంలో కట్ట మైసమ్మ బొడ్రాయి శ్రీ చెన్నకేశ్వర స్వామి పండుగల సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖులు పారిశ్రామికవేత్తలు విరాళాల అందజేసిన సందర్భంగా సోమవారం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సీ ఎన్ రెడ్డి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతలకు ఘనంగా సన్మానం చేశారు అనంతరం పలువురు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో విరాళాలు అందజేసిన దాతలు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కే.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ అందజేత



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి క్రీడాకారులకు కె.హెచ్.ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో క్రికెట్ కిట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజ్,ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ,యువజన మండలి సభ్యులు యాస మహేందర్ రెడ్డి,గుండెగాని కిరణ్ గౌడ్,గడ్డం సతీష్ గౌడ్,యాస సుభాష్ రెడ్డి,సూర్య,గుండెగాని వినయ్,లక్ష్మణ్,అభినయ్,భరత్,రాజు,సాయి,బండారి సాయి,రామ్ చరణ్,మనీ,శివ,పంజాల శివ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# లుచ్ఛా బ్రోకర్ వైసీపీ కోవర్ట్ నేను కాదు

**ఆ మాటలు అన్ని పల్లాకే వర్తిస్తాయి**

**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

**గుడివాడ అమర్ అసమర్థుడు కాబట్టి పల్లా కు భారీ మెజారిటీ**

**అదే గనుక వైసీపీ కార్యకర్త ఎవరైనా సరే అయితే పల్లా ఓటమి తథ్యం**

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 12 :** తానొక లుచ్ఛా, బ్రోకర్, వైసీపీ కోవర్ట్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు తనపై నిరాధారమైన ఆరోపణలు చేశారని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రస్తావించారు. లుచ్ఛా, బ్రోకర్, వైసీపీ కోవర్ట్ అన్నీ కూడా పల్లాకే వర్తిస్తుందని ఆరోపించారు. మాజీ కోడిగుడ్ల శాఖ మంత్రి గుడివాడ అమర్ కు పల్లా అమ్ముడుపోయారన్నారు. ఇదే విషయమై నగరంలోని హొటల్ దసపల్లాలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. పల్లా శ్రీనివాస రావు అండ్ కో కు బుద్ధి చెప్పే క్రమంలో శిక్షణ తరగతులను హొటల్ దసపల్లా వేదికగా ఏర్పాటు చేశామన్నారు. అయితే పల్లా గాని, అతని అనుచరులు గాని శిక్షణ తరగతులకు హాజరు కాలేదని ఎద్దేవా చేశారు. పల్లా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా విశాఖ వ్యాప్తంగా.. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భారీ ఎత్తున ఫ్లెక్సీలు, బ్యానర్లను ఏర్పాటు చేయించుకున్నారన్నారు. అవతల వారికి ఇష్టం లేకపోయినా బలవంతంగా ఫ్లెక్సీలు బ్యానర్లను ఏర్పాటు చేయడంలో పల్లా వద్ద ప్రధాన అనుచరులలో ఒకడు గా ఉన్న మురళి చూసుకుంటున్నారని పేర్కొన్నారు. పల్లా పేరుకే టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్నారు తప్ప.. కనీసం పొరుగునే ఉన్న విజయనగరం జిల్లాకు కూడా వెళ్ల కుండా గాజువాకలోనే దందాలు చేస్తున్నారని ఆరోపించారు.

తాను వైసిపి కోవర్ట్ కాదని, తెలుగుదేశం పార్టీ అభిమానిని అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పేవరకు తన దండయాత్ర కొనసాగుతూనే ఉంటుందన్నారు. దేశంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ కొనసాగిస్తే.. టీడీపీలో కోవర్ట్ లను ఏరివేసేందుకు ఆపరేషన్ పల్లా నిర్వహిస్తున్నానని తెలిపారు.

తను వార్డు కార్పొరేటర్ కూడా గెలవలేనని పల్లా అనుచరులు ప్రగల్బాలు పలుకుతున్నారని.. నిజంగా పల్లాకు దమ్ముంటే




ఎమ్మెల్యే పదవి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ 93,000 ఓట్లు వచ్చిందని.. అదంతా తన సామర్థ్యమైననే పల్లా భ్రమలో ఉన్నారన్నారు. అసమర్థుడైన మాజీ కోడిగుడ్ల శాఖ మంత్రి గుడివాడ అమర్ పై గెలుపు ఒక గెలుపు కాదన్నారు. గుడివాడ స్థానంలో వైసీపీ కార్యకర్త ఎవరైనా సరే పోటీ చేసి ఉంటే పల్లా చిత్తుచిత్తుగా ఓటమిపాలు అయ్యేవారు అన్నారు. నిజంగా పల్లా శ్రీనివాస రావుకు దమ్ముంటే మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేయాలన్నారు. తాను స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి కనీసం ఓటు కూడా అడగకుండా విదేశాలకు వెళ్ళిపోతానని అన్నారు. అప్పుడేనా కనీసం పల్లా గెలవగలరా అని రామ్ ప్రశ్నించారు. నర్సులపై నిర్లక్ష్యం తగదు ప్రజాప్రతినిధులు కన్నా నర్సులు తమ ప్రాణాలను కుటుంబాన్ని ఫణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. అటువంటి నర్సులను ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందని.. నర్సుల దినోత్సవం ప్రభుత్వం నిర్వహించకపోవడం విచారకరమన్నారు. కనీసం వచ్చే ఏడాది అయినా నైటింగేల్ జన్మదినాన్ని ప్రభుత్వం ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ నర్సులైన ఉషారాణి, శారదాంబ, హైమావతిదేవి, సీతారామలక్ష్మి కి వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ వేదికగా బీ.వీ.రామ్ సత్కరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ.. ఆసుపత్రుల్లో రోగులకు నర్సులు అందిస్తున్న సేవల కోసం ఎంత చెప్పినా తక్కువేనని పేర్కొన్నారు. ఈ సందర్భంలో నర్సులు మాట్లాడుతూ తమను గుర్తించిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ధర్మపురంలో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వచ్చే వర్షాకాలంలోగ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులు పూర్తి చేసి ధర్మాపురం గ్రామ రైతుల పంటలకు గోదావరి జలాలు అందిస్తా ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**సీకే న్యూస్ మే 12 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండలం ధర్మాపురం గ్రామంలో 60లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని అన్నారు. ధర్మాపురం గ్రామానికి 25ఇల్లు మంజూరు చేసానని, మరో 25ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎత్తిపోతల పథకం నష్కల్ నుండి వంగాలపల్లి వరకు పైప్ లైన్ పనులను పూర్తి చేసి వచ్చే వర్షాకాలం పంట పొలాలకు సాగు నీరు అందిస్తానని అన్నారు . పైప్ లైన్ ఏర్పాటుకు రైతులు సహకరించాలని కోరారు. పైప్ లైన్ వల్ల వ్యవసాయానికి ఎలాంటి ఆటంకం కలగదని , గ్రామానికి సాగు నీరు రావాలంటే పైప్ లైన్ పూర్తి కావాలని తెలిపారు. గ్రామ ప్రయోజనాలకు గ్రామ ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని కోరారు. ఈ రోజు 60లక్షల రూపాయల సిసి రోడ్లను ప్రారంభించుకున్నాం , మరో 25 లక్షల సిసి రోడ్లు మంజూరు ఇస్తానని వెల్లడించారు. ఇప్పటికే గ్రామంలో ముదిరాజ్, యాదవ కమ్యూనిటీ భవనాలకు మంజూరు ఇచ్చానని వాటి పనులు కొనసాగుతున్నాయని , ఎస్సీ కాలనీ స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్, బోర్ వెల్, స్నానపు గదులను మంజూరు చేస్తానని వెల్లడించారు. గ్రామంలో మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి 15 రోజులలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడివో, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# టేకులపల్లి మండలంలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్)మే 12,**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు మంగళవారం టేకులపల్లి మండలంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు మండలంలోని బేతంపూడి దర్గా నుంచి మద్దిరాలతండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంఖుస్థాపన చేస్తారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంఖుస్థాపన చేస్తారు. తదనంతరం మండలంలోని సింగరేణి కోయగూడెం ఉపరితల గనిని పరిశీలించనున్నారు. ఉపముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొంటారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి గారి ఆధ్వర్యంలో షేక్ రహీం కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, మచ్చ వైకుంఠం , యాస అంజిరెడ్డి, మర్ల మల్లేష్, మర్ల మల్లయ్య, మొగిలిపాక పాపయ్య, వెలిసోజు నరేందర్ చారి,చెన్నారం మహేష్, జక్కుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ సైనికులకు లక్షరూపాయలు అందజేసిన బీర్ల అయిలయ్య గారి కుమారుడు బీర్ల శివమణి.



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆర్మీ సైనికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి కుమారుడు బీర్ల శివమణి లక్ష రూపాయలు సహాయం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు గారి సమక్షంలో అందజేశారు.
చిన్నప్పటి నుండి తన కిడ్డి బ్యాంక్ లో దాచుకున్న లక్ష రూపాయలు తన తల్లి బీర్ల అనిత గారితో కలసి సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.దీంతో కలెక్టర్ కార్యాలయం లో ఉన్న అధికారులు, అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్న తనంలోనే ఇంతటి సేవ గుణం బీర్ల శివమణి కి ఉండటం తో కలెక్టర్ హనుమంత రావు గారు శాలువా కప్పి అభినందలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం...



పెబ్బేరు మే12 సి కే న్యూస్)నర్సింగ్ సేవల మాతృమూర్తి ఫ్లోరెన్స్ నైటింగెల్ జయంతిని పురస్కరించుకొని ఎంజీఎం, కాకతీయ సూపర్ స్పెషాలిటీ దవాఖానల్లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్లను మరియు సిబ్బందిని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పార్వతి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ తిరుపతయ్య ఏఎన్ఎం వెంకటమ్మ ఫార్మసీ ఆఫీసర్ కుమారి డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్ ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు అటెండర్ సూర్య బాబు గౌరీ 108 సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు
సూపర్‌స్పెషాలిటీ దవాఖానలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగెల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## అరుగుపై కూర్చొని.. అర్జీలు స్వీకరిస్తూ..
## కటిక నేలపై కూర్చొని.. కష్టాలు తెలుసుకుంటూ..

- ఆదివాసీ జనంతో మమేకమైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- పూర్తిగా అటవీ ప్రాంతంలో కొనసాగిన పర్యటన
- రూ.2.47 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పేరాయిగూడెం, చెన్నాపురం అటవీ ప్రాంతాల్లో పర్యటించిన తొలి ఎంపీ అంటూ.. కృతజ్ఞతలు తెలిపిన ఆదివాసీలు





సికె న్యూస్ ప్రతినిధి,అశ్వరావుపేట: పూర్తిగా అటవీ ప్రాంతం.. ఖమ్మం నుంచి 160 కిలోమీటర్ల దూరం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నుంచి 34 కి. మీ. దూరం.. అంతా దట్టమైన ప్రాంతం గుండా.. పెద్ద వాగు, అనంతారం, చిన్న వాగు, కట్లంవాగు..ఇలా వాగులూ.. వంకలూ దాటుకొని ఆదివాసీ గూడేల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రాఘురాం రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మారుమూల ఆదివాసీ పేరాయిగూడెం రూ. 1.40కోట్లు, చెన్నాపురంలో రూ. 1.07 కోట్లు.. మొత్తం రూ.2.47 కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా..పేరాయిగూడెం గ్రామ పంచాయతీ వద్ద అరుగుపై ఎంపీ రఘురాం రెడ్డి కూర్చొని గ్రామసభ నిర్వహించారు. చెన్నాపురం గ్రామంలో గ్రామ సెంటర్ లో సీ సీ రోడ్లను ప్రారంభించి.. అక్కడ నేలపై వేసిన పట్టాపై కింద కూర్చొని ఆదివాసీల యోగక్షేమాలు తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వేలాది కోట్లను వెచ్చిస్తోందని చెప్పారు. వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
మంచో పరసోదమ్..అంటూ కృతజ్ఞతలు తెలిపిన ఆదివాసీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. ఏలూరు జిల్లా సరిహద్దులో గల తమ గ్రామాలకు వచ్చి, నిధులు కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ రామ సహాయం రెడ్డికి ఆయా గ్రామాల ఆదివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతవరకు యే ఎంపీ తమ వద్దకు రాలేదని తెలిపారు. మంచి పరసోదమ్.. సార్ అంటూ ( చాలా ధన్యవాదాలు).. అంటూ ఆదివాసి భాషలో కృతజ్ఞతలు తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు.....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులలో వచ్చిన సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రివర్యులు పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -12:రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
సోమవారం భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు నారాయణపేట, ములుగు, కామారెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.
రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, మనం ఏదైనా దరఖాస్తు తిరస్కరిస్తే దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సానుకూలంగా ఉన్న దరఖాస్తుల ఆమోదం భూ భారతి పోర్టల్ ద్వారా అందించాలని అన్నారు.
భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి అన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో 3 వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1726 సాదా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, వీటిలో 1179 స్క్రూటిని చేశామని, వారం 10 రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 1498 దరఖాస్తులలో 581 దరఖాస్తులు పరిశీలించి 146 ఆమోదించి, 435 తిరస్కరించామని అన్నారు.
తిరస్కరించిన ప్రతి దరఖాస్తుకు సరైన కారణం ఉందని అన్నారు. 172 దరఖాస్తులకు డాక్యుమెంట్లు లేని కారణంగా, పొజిషన్ లేకుండా భూమి లేకుండా పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు, మైనింగ్ కు లీజుకు ఇచ్చిన భూముల పట్టా కోసం వచ్చిన దరఖాస్తులు వంటి కారణాలతో తిరస్కరణ జరిగిందని అన్నారు.
ఆర్.ఎస్.ఆర్. వేరియేషన్ ఉన్న 315 సర్వే నెంబర్ల పరిశీలన తర్వాత 112 సర్వే నెంబర్ల సమస్యలను డెస్క్ వర్క్ తో పరిష్కరించామని, మిగిలిన వాటికి క్షేత్ర స్థాయి సర్వే అవసరం ఉందని అన్నారు. రాబోయే 10 రోజుల్లో సర్వే పూర్తి చేసి భూ సమస్యలు పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టామని, 94 అసైన్మెంట్ దరఖాస్తులు వచ్చాయని అన్నారు.
సాదా బైనామా దరఖాస్తులు పొజిషన్ చెకింగ్, ఆర్.ఎస్.ఆర్. సమస్యలకు సర్వే చేయాల్సి ఉందని, వీటిని 10 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు.
ఈ వీడియో సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ జి. నరసింహా రావు, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సుమారు 676 కోట్లతో వేగంగా జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
- మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే - 12:మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
సోమవారం ఉదయం మంత్రి, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు.
పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు.
రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 నీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు.
మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిటైనింగ్ వాల్ కు బయటి వైపు ఇరువైపులా డ్రైయిన్, బీటీ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు.
అనంతరం మంత్రి జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు

**ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఖమ్మం కు మొదటిసారి వచ్చిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి సన్మానించిన తెలంగాణ ఉద్యమకారులు**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టి ఆదివారం ఖమ్మం కు మొదటిసారి వచ్చిన సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం సార్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు , ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య , మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , స్వరూప , ధనలక్ష్మి , అనంతలక్ష్మి , పద్మ లు కలిసి సన్మానించారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు నెరవేరుస్తా అన్న హామీలు 250 గజాల స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , పింఛలను ఇచ్చే విధంగా ఉద్యమకారుల తరపున ప్రభుత్వంతో మాట్లాడి అమలయ్యే విధంగా చూడాలని కోరారు .



## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలి....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, మే 12:ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన జయమ్మ ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ముందు తన పేరు వచ్చిందని, తర్వాత తొలగించారని తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
నాగులవంచ రెవెన్యూ గ్రామానికి చెందిన జి. రాములు తనకు సర్వే నెంబర్ 279ఆ/1/1 లో ఎకరం 10 గుంటల భూమి ఉందని, నాగులవంచ చొప్పకట్లపాలెం రోడ్డు 4 అడుగుల ఎత్తులో వేస్తున్నారని, దీనివల్ల తన భూమితో పాటు 100 ఎకరాలకు పైగా పంట నష్టం జరుగుతుందని, పంట పొలాలు వర్షపు నీరుకు మునిగిపోకుండా తూములు వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు.
ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన రామారావు తాను దివ్యాంగ నిరు పేదనని ఎంఏ, బీఈడి పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 9 వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధి యూనిట్ ల ఏర్పాటు
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -12:** నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

సోమవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసారు.

తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 64 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను, 57 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మొత్తం 18 లక్షల 65 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల కష్టాలలో పాలు పంచుకోవాలని కళ్యాణలక్ష్మితో పాటు, ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద గడచిన సంవత్సర కాలంలో 1056 కోట్లు విడుదల చేసిందని అన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. మే నెలాఖరు వరకు అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతామని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 వేల మందికి చేయూత నిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు.

అనంతరం గోపాయిగూడెంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 13.50 లక్షలతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని, తరుగు పేరిట కటింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మేడిదపల్లి గ్రామం ఎస్.సి. కాలనీలో 16 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, తిమ్మక్కపేటలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, ఎర్రగడ్డ ఎస్.సి. కాలనీలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్రనీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం ఎంపిడివో ఎస్కె. సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

- తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు.
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- బోనకల్ మండలం లక్ష్మీపురం, రాయన్నపేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/బోనకల్, మే-12** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. సోమవారం బోనకల్ మండలం లక్ష్మీపురం, రాయన్నపేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా లక్ష్మీపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 89, రాయన్నపేట గ్రామ రెవెన్యూ సదస్సులో 100 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మున్నేరు భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి చేయాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సీతారామ ఎత్తిపోతల పథకం, మున్నేరు నదీ భూ సేకరణ, ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -12:** సీతారామ ఎత్తిపోతల పథకం, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ప్రణాళికాబద్ధంగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం, మున్నేరు నదీ భూ సేకరణ, ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధిపై జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన మొత్తం భూమి, వీటిలో అసైన్డ్ ప్రభుత్వ పట్టా ఎంత ఉంది, ప్రైవేట్ పట్టా భూమి ఎంత సేకరించాలో స్పష్టమైన సమాచారంతో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ భూమి ఎంత సేకరించాలో వివరాలు అందిస్తే ప్రత్యామ్నాయ భూములలో అటవీ పెంపకం చర్యలు చేపడతామని అన్నారు.

జిల్లాలో మండలాల వారీగా సేకరించాల్సిన అటవీ భూమి, అసైన్డ్ ప్రభుత్వ భూములు, ప్రైవేట్ పట్టా భూముల వివరాలతో నివేదిక శుక్రవారం నాటికి అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ సేకరణలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

భూముల సేకరణ సర్వే నిమిత్తం డిజిపిఐ ఆధునిక సర్వే యంత్రాలతో సర్వేయర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి జూన్ 12 నాటికి వివిధ కేటగిరీల వారీగా భూ సేకరణకు సంబంధించిన తుది నివేదిక తయారు చేయాలని అన్నారు.

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి 11 విద్యుత్ స్తంభాలు, నాలుగు టవర్ లు షిఫ్టింగ్ కు సంబంధించిన ప్రతిపాదనలు అందించాలని, దీనికి అవసరమైన చెల్లింపులు విద్యుత్ శాఖకు వారం రోజులలో చేపట్టాలని, సంబంధిత పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అన్నారు.

మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మే 25 నాటికి ప్రజలను క్షేత్ర స్థాయిలో తీసుకుని వెళ్లి లేఔట్ చూపించాలని అన్నారు. రాబోయే వర్షా కాలం లోపు నిర్ణీత పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎటువంటి గ్యాప్స్ ఉండటానికి వీలు లేదని, మున్నేరు నది రిటైనింగ్ వాల్ 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో పూర్తి స్థాయిలో పనులు ప్రారంభించాలని అన్నారు.

రిటైనింగ్ వాల్ నిర్మాణం, ప్రత్యామ్నాయ లేఔట్ భూ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని దశల వారీగా అవసరమైన నిధుల వివరాలు త్వరగా చెల్లింపులు అయ్యేలా చూస్తామని అన్నారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.

ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇర్రిగేషన్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 18 మసీదుల అభివృద్ధి కోసం ఒక్కో మసీదుకు లక్ష చొప్పున చెక్కుల పంపిణీ



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -12** మసీదుల అభివృద్ధి, మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని మంత్రి నివాసంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో గల 18 మసీదుల అభివృద్ధి, మరమ్మత్తుల కోసం ఒక్కో మస్జిద్ కు లక్ష చొప్పున 18 లక్షల రూపాయల చెక్కులను మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పంపిణీ చేశారు. రంజాన్ నెలలో మసీదుల అభివృద్ధి, మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు చేస్తానని మాట ఇచ్చిన ప్రకారం నిధులు ఇచ్చినట్లు, పాలేరు నియోజకవర్గంలోని మిగతా మండలాల మసీదులకు త్వరలో నిధులు అందజేయనున్నట్లు మంత్రి అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న నిధులను మసీదుల అభివృద్ధి, మరమ్మత్తులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి పనికి సంబంధించి బిల్లులు సమర్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, మైనార్టీ కార్యాలయ సిబ్బంది మహమ్మద్ యాకూబ్ పాషా, షేక్ సైదులు, మసీదుల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు

- ఒకరు స్క్రిప్ట్ రాస్తారు.. మరొకరు డెలివరీ చేస్తారు
- ధనిక రాష్ట్రం అంటూ షో చేసి ఆగం చేశారు
- ఉన్న విషయాన్నే సీఎం రేవంత్ రెడ్డి ప్రజలముందుంచారు
- ప్రతిపక్షాల విమర్శలకు ఒక హద్దు ఉండాలి
- మున్నేరు బాధితులందరికీ రివర్ ఫ్రంట్ కాలనీలో చోటు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి
- సోమవారం ఉదయం అధికారులతో కలిసి పనుల పరిశీలన

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలని, ఒకరు స్క్రిప్ట్ రాసిస్తే మరొకరు డెలివరీ చేస్తారని, ఢిల్లీ స్థాయిలోనే మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధనిక రాష్ట్రం అంటూ గత పాలకులు షో చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే లోగుట్టు మొత్తం బయట పడిందన్నారు. తినడానికి తిండి లేకున్నా మీసాలకు సంపెంగ నూనె రాసి ప్రజలను మభ్య పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- యథార్థ పరిస్థితినే సీఎం చెప్పారు..**

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల చిట్టా చూసి బా %ఖు %బాదేసిందని, దాదాపు 8 లక్షల 19 కోట్ల అప్పు ఉందని వెల్లడించారు. ఆ విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారని, ఈ రోజు ఉన్న పరిస్థితిని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు తెలియాలనే చెప్పారని అన్నారు. ఇంటి పెద్దగా కుటుంబాన్ని సక్రమంగా నడిపించే ప్రయత్నం చేస్తున్నామని, క్యాన్సర్ సోకితే ఒప్పుకోవాలని బయటకు తెలియకపోతే రోగం ముదురుతుందని పేర్కొన్నారు. ఇదే నిజాన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా ఒప్పుకోవాలని సూచించారు.

**- విమర్శలకు హద్దుండాలి..**

పొద్దున లేస్తే అధికార కాంగ్రెస్ పార్టీ మీద ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. సీతారామ ప్రాజెక్టు పనులు తాము పూర్తిచేస్తే కాంగ్రెస్ పార్టీ నీళ్లు చల్లుకుంటుందన్న బీఆర్ఎస్ నేతల మాటలకు పొంగులేటి గట్టి కౌంటర్ ఇచ్చారు. 90 శాతం పనులు పూర్తిచేస్తే ఇంకా 40 శాతం పనులు ఎలా మిగిలి ఉంటాయని ప్రశ్నించారు. కనీసం డ్రైరన్ కూడా చేయని బీఆర్ఎస్ నాయకులు మోటార్లు బిగించారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మేం తప్ప ఎవరూ ఏమి చేయలేదనే బావనలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని, చివరకు గాలిని కూడా మేమే కనుగొన్నామని అంటారేమోనని ఎద్దేవా చేశారు. గాలిని, నీటిని, ప్రజలు తినే ఆహారాన్ని మేమే కనుగొన్నామని అంటే ఎలా అని ప్రశ్నించారు. విమర్శలు చేయాలి తప్పు కాదు..కానీ చేసే విమర్శ సోయిపసొంపుతో ఉండాలన్నారు.

**- కుట్రలు జరుగుతున్నాయి..**

కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రెడిట్ రావద్దని విపక్షాలు కుట్రలకు పాల్పడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెరవెనుక ఉండి కొందరు రైతులను ఉసిగొలుపుతున్నారని ప్రతిపక్ష నాయకులపై ధ్వజమెత్తారు. ఎవరెవరు కుట్రలకు పాల్పడుతున్నారో అన్ని విషయాలు అధికారుల వద్ద పూర్తి సమాచారంతో ఉందన్నారు. ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారని, ఇకనైన సక్రమంగా మసలుకోవాలని హితవు పలికారు.

**- రివర్ ఫ్రంట్ కాలనీతో భరోసా..**

గతేడాది అకాల వర్షాలకు మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో నివాసముండే వేలాది కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని, సీఎం రేవంత్ రెడ్డి సహా అనేక మంది మంత్రులు మున్నేరు బాధితులను పరామర్శించి, ఆదుకుని రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగం చేశామన్నారు. తక్కువ ధరకు వస్తుందని ఇక్కడ భూములు కొనుగోలు చేసి ఇండ్లు కట్టుకున్న పేదలకు రిటైనింగ్ వాల్ తో భరోసా ఉంటుందన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరుగకుండా రివర్ ఫ్రంట్ కాలనీలో చోటు కల్పిస్తామని చెప్పారు. 450 నుంచి 500 ఎకరాల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది రిటైనింగ్ వాల్ నిర్వాసితులకు అందులో స్థానం కల్పిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా జీవో ఇచ్చి వదిలేస్తే రిటైనింగ్ వాల్ ప్రియారిటీని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెండు వైపులా 17 కిలోమీటర్ల మేర భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. రిటైనింగ్ వాల్ కు రెండు వైపులా డ్రైనేజీ నిర్మాణం కూడా చేపడుతామని వెల్లడించారు. మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో భూములున్న ఆసాములు ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదల పక్షాన ఉంటుందన్నారు.



## ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నాం...

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి మండల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి



**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, మే -12:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ, వాటిని సరిచేసుకుంటూ పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, భవిష్యత్తులోనూ అమలు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కూసుమంచి మండల ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ మార్గంలో.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసీ గూడేల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



**సి కె న్యూస్ ప్రతినిధి,అశ్వరావుపేట:** పూర్తిగా అటవీ ప్రాంతం.. ఖమ్మం నుంచి 160 కిలోమీటర్ల దూరం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నుంచి 34 కి. మీ. దూరం.. అంతా దట్టమైన ప్రాంతం గుండా.. పెద్ద వాగు, అనంతారం, చిన్న వాగు, కట్లంవాగు..ఇలా వాగులూ.. వంకలూ దాటుకొని ఆదివాసీ గూడేల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రాఘురాం రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మారుమూల ఆదివాసీ పేరాయిగూడెం రూ. 1.40కోట్లు, చెన్నాపురంలో రూ. 1.07 కోట్లు.. మొత్తం రూ.2.47 కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా..పేరాయిగూడెం గ్రామ పంచాయతీ వద్ద అరుగుపై ఎంపీ రఘురాం రెడ్డి కూర్చొని గ్రామసభ నిర్వహించారు. చెన్నాపురం గ్రామంలో గ్రామ సెంటర్ లో సీ సీ రోడ్లను ప్రారంభించి.. అక్కడ నేలపై వేసిన పట్టాపై కింద కూర్చొని ఆదివాసీల యోగక్షేమాలు తెలుసుకున్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## మళ్లీ అధికారం కావాలంటే.. కాళ్లు కదపాల్సిందేనా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మళ్లీ పాదయాత్రతో జనంలోకి వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. జిల్లాల పర్యటనల కంటే పాదయాత్రతోనే మరోసారి అధికారంలోకి రావచ్చని జగన్ గట్టిగా విశ్వసిస్తున్నట్లుంది. 2027లో జగన్ పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభం అవుతుందని కొన్ని మీడియాల్లో ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. అయితే జగన్ పాదయాత్రపై మాత్రం అధికారిక ప్రకటన వైసీపీ నుంచి రాలేదు. జగన్ కూడా ఎక్కడా పాదయాత్ర విషయాన్ని ప్రస్తావించలేదు. మరోసారి పాదయాత్ర చేస్తే పార్టీని బలోపేతం చేయడంతో పాటు విజయాన్ని కూడా అందుకోవచ్చని జగన్ గట్టిగా భావిస్తున్నారు. కానీ రెండోసారి పాదయాత్ర ఏ మేరకు వర్క్ అవుట్ అవుతుందన్న దానిపైనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**గత ఎన్నికల్లోనూ...**

2019 ఎన్నికలకు ముందు జరిపిన పాదయాత్ర వల్లనే తాను అధికారంలోకి వచ్చానని జగన్ భావిస్తున్నారు. అందులో నిజం కూడా లేకపోలేదు. మండుటెండలోనూ, వర్షాలలోనూ యాత్రను ఆపకుండా చేయడంతోనే ప్రజలు పార్టీకి కనెక్ట్ అయ్యారు. అందుకే 151 స్థానాలు వచ్చాయని వైసీపీ నేతలు కూడా పలు సందర్భాల్లో అభిప్రాయం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికలకు ముందు కూడా నారా లోకేశ్ జరిపిన యువగళం పాదయాత్రతోనూ కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయన్న వాదన కూడా ఉంది. అంతకు ముందు 2014 ఎన్నికల్లో చంద్రబాబు విజయం సాధించడానికి మీకోసం పాదయాత్ర అనేది కూడా అంతే నిజం. ఇలా పాదయాత్రలు విజయానికి దగ్గరగా బాటలు వేస్తుండటంతో దానిపైనే జగన్ దృష్టిపెట్టినట్లు అంటున్నారు.

**కనెక్ట్ అవుతారని...**

పాదయాత్ర ద్వారా అయితేనే తాను ప్రజల్లోకి సులువుగా వెళ్లగలనని, వారిని కలుసుకోవడంతో పాటు నేరుగా కనెక్ట్ అయి వారితో ఇంటరాక్ట్ అయితే వచ్చే ఫలితం వేరే లెవెల్ గా ఉంటుందని జగన్ భావిస్తున్నారు. కొత్త నాయకత్వాన్ని కూడా ఎంపిక చేసుకోవడానికి పాదయాత్ర ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలులో జాప్యంతో పాటు కొన్నింటిని అమలు చేయకపోవడం, ఇచ్చిన మాట తప్పిందని గ్రామస్థాయిలో తీసుకెళ్లడానికి పాదయాత్ర ఒక్కటే మార్గమని జగన్ నిర్ణయించుకున్నారని, దీనివల్ల తాను కోల్పోయిన ఇమేజ్ ను మరింత పెరిగే అవకాశముందని కూడా అంచనా వేస్తున్నారు.

**జమిలి ఎన్నికల నేపథ్యంలో...**

ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలను చూస్తే జమిలి ఎన్నికలు రావడం ఖాయంగా కనిపిస్తుంది. అందుకే 2027లో పాదయాత్ర మొదలు పెట్టి పది నెలల్లో ముగించేలా ప్లాన్ చేయాలని యోచిస్తున్నారు. 2028లో ఎన్నికలు జరిగే అవకాశముందని అంచనా వేసుకుని ఆ విధంగా ప్లాన్ చేసుకున్నారని తెలిసింది. ఈసారి ఇచ్ఛాపురం నుంచి కడప వరకూ పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. మరో ఏడాదికి ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతుందని అప్పుడు పాదయాత్ర చేస్తే ఫలితం ఉంటుందని జగన్ తన ముఖ్య సన్నిహితుల వద్ద అన్నట్లు చెబుతున్నారు అందుకే జిల్లాల పర్యటన వాయిదావేస్తూ వస్తున్నారన్న వాదన కూడా ఉంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరి ఇందులో నిజానిజాలు తెలియాలంటే జగన్ అధికారికంగా ప్రకటించాల్సిందే.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.



కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది.

లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతోనూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# వామ్మో.. ప్రభాస్‌తో మల్టీస్టారర్ అంటున్నారే..



టాలీవుడ్‌లో ఇప్పుడు ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. పాన్-ఇండియా స్టార్ ప్రభాస్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి ఓ భారీ మల్టీస్టారర్ సినిమా కోసం చర్చలు జరుపుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరు స్టార్ హీరోలు ఒకే తెరపై కనిపిస్తే బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రచ్చ జరుగుతుందో అని అభిమానులు ఊహించుకుంటున్నారు. ఈ సినిమాను ఓ ప్రముఖ దర్శకుడు తెరకెక్కించే అవకాశం ఉందని, అది 'పుష్ప' ఫేమ్ సుకుమార్ కావొచ్చని టాక్ నడుస్తోంది. కానీ, ఈ వార్తల్లో నిజం ఎంత ఉందో ఇంకా స్పష్టత రాలేదు. ప్రభాస్, ఎన్టీఆర్ ఇద్దరూ టాలీవుడ్‌లో భారీ ఫ్యాన్ బేస్ ఉన్న స్టార్స్. 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' లాంటి సినిమాలతో ప్రభాస్ పాన్-ఇండియా స్థాయిలో సత్తా చాటాడు. అటు ఎన్టీఆర్ 'ఆర్ఆర్ఆర్', 'దేవర' సినిమాలతో గ్లోబల్ ఆడియన్స్‌ను ఆకట్టుకున్నాడు. ఇలాంటి ఇద్దరు స్టార్స్ ఒకే సినిమాలో కలిస్తే అది టాలీవుడ్‌కు ఓ భారీ ఈవెంట్ అవుతుందనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలో ఈ వార్త వైరల్ కావడంతో అభిమానులు ఇప్పటి నుంచే ఎగ్జైట్‌మెంట్‌లో మునిగిపోతున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈ మల్టీస్టారర్ సినిమా ఓ ఫ్యూచరిస్టిక్ యాక్షన్ థ్రిల్లర్ కావొచ్చని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ ఓ రెబెల్ లీడర్‌గా, ఎన్టీఆర్ ఓ సైబర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా కనిపించే అవకాశం ఉందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరు హీరోలు మొదట ఒకరికొకరు ఎదురుగా నిలిచి, ఆ తర్వాత ఓ పెద్ద విలన్‌ను ఎదుర్కోవడానికి కలిసే కథ అని చెప్పుకుంటున్నారు. ఈ సినిమాకు హీరోయిన్‌గా ఓ బాలీవుడ్ స్టార్ యాక్ట్రెస్‌ను తీసుకునే ప్లాన్ ఉందని కూడా అంటున్నారు. అయితే, ఈ వార్తలు నిజమా లేక కేవలం అభిమానుల ఊహాగానాలా అన్నది స్పష్టం కావాల్సి ఉంది. ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజా సాబ్', 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఎన్టీఆర్ కూడా 'దేవర 2', 'వార్ 2', ప్రశాంత్ నీల్‌తో 'డ్రాగన్' సినిమాలతో షెడ్యూల్ ఫుల్‌గా ఉన్నాడు. ఇలాంటి సమయంలో వీరిద్దరూ కలిసి మల్టీస్టారర్ చేస్తారన్న వార్తలు నిజంగా ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ఇండస్ట్రీ వర్గాలు మాత్రం ఈ ప్రాజెక్ట్ గురించి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉందని చెబుతున్నాయి. సుకుమార్ పేరు కూడా వినిపిస్తున్నా, ఆయన ప్రస్తుతం రామ్ చరణ్‌తో ఓ సినిమా, ఆ తర్వాత 'పుష్ప 3' ప్లాన్‌లో ఉన్నట్లు సమాచారం. ఇక ఈ మల్టీస్టారర్ రూమర్స్ ఇంకా ఎన్ని రోజులు వైరల్ అవుతాయో చూడాలి.



**ఆశు రెడ్డి స్లేయింగ్ స్టైల్**



**కయదు లోహర్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలో ఆశ్చర్యపరిచింది**

# బుట్టబొమ్మని గట్టెక్కించేది ఆ ఇద్దరేనా?



ఫిల్మ్ ఇండస్ట్రీలో కొంత మంది క్రేజ్ ఎంత రాకెట్ స్పీడుతో పెరుగుతుందో అంతే స్పీడుగా పడిపోతుంటుంది. ఇలియానా, శ్రీలీల ఇప్పుడు బుట్టబొమ్మ పూజా హెగ్డే. ఈ ముగ్గురు టాలీవుడ్‌లో ఎంత స్పీడుగా ఎదిగారో అంతే స్పీడుగా ఫ్లాపుల్ని ఎదుర్కొన్నారు. ఇప్పటికీ ఎదుర్కొంటున్నారు. దానికి కారణం వారు ఎంచుకున్న సినిమాలే. ఇలియాన రాకెట్ స్పీడుతో ఎదిగి అంతే స్పీడ్‌తో తెరమరుగైపోయింది. ఇప్పుడు ఆ పరిస్థితిని బుట్టబొమ్మ పూజాహెగ్డే ఎదుర్కొంటోంది.

%-%డీజే దువ్వాడ జగన్నాథం%-% మూవీతో బిగ్ డైరెక్టర్ల దృష్టిని ఆకర్షించిన పూజా హెగ్డే అనతికాలంలోనే వరుసగా క్రేజీ ఆఫర్లని దక్కించుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా నిలిచింది. బన్నీ అలవైకుంఠపురం%-% వరకు అదే హవాని కొనసాగిస్తూ భారీగా డిమాండ్ చేసిన పూజా హెగ్డే ఆ తరువాత నుంచి వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటూ కెరీర్ పరంగా ఎదురీదుతోంది. రాధేశ్యామ్, బీస్ట్, ఆచార్య, బాలీవుడ్‌లో సర్కస్, కిసీకి భాయ్ కిసీకి జాన్, దేవ వంటి సినిమాలతో వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొని షాక్ ఇచ్చింది.

ఈ సినిమాలతో పూజా హెగ్డే వరుసగా రికార్డు స్థాయిలో 7 ఫ్లాపుల్ని దక్కించుకోవడం గమనార్హం. తాజాగా సూర్య, కార్తీక్ సుబ్బరాజ్‌ల %-%రెట్రో%-%తోనూ ఫ్లాప్‌ని ఎదుర్కోవడంతో బుట్టబొమ్మ కెరీర్ ఇక అంతేనా అనే అనుమానాలు మొదలయ్యాయి. తాజా పరిణామాల నేపథ్యంలో పూజా హెగ్డేకు టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలో అవకాశాలు తగ్గే అవకాశం ఉందనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తనని, తన కెరీర్ ని కాపాడేది ఆ ఇద్దరే అనే చర్చ మొదలైంది. ఆ ఇద్దరు దళపతి విజయ్, రాఘవ లారెన్స్.విజయ్ తన చివరి సినిమా %-%జన నాయగన్%-% చేస్తున్న విషయం తెలిసిందే. హెచ్.వినోద్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో విజయ్‌కి జోడీగా బుట్టబొమ్మ నటిస్తోంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీని వచ్చే ఏడాది జనవరి 9న రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా ఫలితంపైనే పూజా హెగ్డే కెరీర్ ఆధారపడి ఉంది. ఇక ఈ మూవీ తరువాత పూజా హెగ్డే హారర్ థ్రిల్లర్ %-%కాంచన 4%-%లో నటిస్తోంది. %-%కాంచన%-% ఫ్రాంచైజీలో భాగంగా రాఘవ లారెన్స్ రూపొందిస్తున్న ఈ మూవీ కూడా పూజా హెగ్డేకు కీలకంగా మారింది. తొలి సారి తను చేస్తున్న హారర్ థ్రిల్లర్ కావడం, కాంచన సీక్వెల్ కావడంతో అందరి దృష్టి ఈ ప్రాజెక్ట్‌పై పడింది. బుట్టబొమ్మకు ఈ రెండు సినిమాలు హిట్ ని అందిస్తే మరిన్ని సినిమాలు వచ్చే అవకాశం ఉంది. లేదంటే ఇక కెరీర్ ముగిసినట్టే అని ఇన్ సైడ్ టాక్.